ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 204 శుక్రవారం 1-08-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## సామాజిక బాధ్యత వృత్తి ధర్మానికి
# ప్రతీక డాక్టర్ బి, వెంకట్రాం..

- ప్రశంసల పండుగగా సాగిన ఆయన పదవి విరమణోత్సవం
- కోవిడ్ సమయంలో జనానికి కనిపించే దేవుడిగా ధైర్య సాహసంతో వైద్యసేవలు
- భవిష్యత్తరాలకి స్ఫూర్తి గానిలిచారు అంటూ పలు శాఖల ఉద్యోగుల కితాబు..

"నిలువెత్తు మనిషి తత్వం, నిస్వార్థం, నిరాడబరం, అంకితభావంతో వృత్తి ధర్మం పాటించడం బ్రతుకు మూలాలు మరిచి పోకుండా పీడిత పేద మధ్యతరగతి కుటుంబాలను వ్యక్తులను ప్రేమిస్తూ తన వంతు స్పందించడం ఈ గుణాలు అన్ని కలబోసి సంతరించు కున్న మహా వ్యక్తిత్వానికి ప్రతీకగా డాక్టర్ బి వెంకట్రాం అని ఆయన పదవి విరామనోత్సవంలో పలువురు, ఉన్నత వృత్తుల, ఉద్యోగుల, ప్రజాప్రతినిధుల కవులు, గాయకుల, వ్యాఖ్యాతల ప్రశంసల జల్లుల మధ్య డాక్టర్ బి వెంకట్రామ్ పదవి విరమణ పై ప్రత్యేక కథనం..."



2



## హైమాస్ట్ లైట్లను, సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్పీలు

వనపర్తి పట్టణ శివారు పెబ్బేర్ రోడ్డు మెడికల్ కాలేజ్, వే సైడ్ మార్కెట్, కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు, సీసీ కెమెరాలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ రావులగిరిధర్ ప్రారంభించారు

**తుల సమయం వనపర్తి జూలై 31 :** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులోని ఈ కూడలిలో హైమాస్ట లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థుల తోపాటు పట్టణ వాసులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఒక్క సీసీ కెమెరా వంద నిఘా నేత్రాలతో సమానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, పీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సింగపూర్‌లో మంత్రి నారాయణ
# విస్తృత పర్యటన

- అమరావతి నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధ్యయనం
- సింగపూర్‌లో వేస్ట్ మేనేజ్ మెంట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ
- అర్బన్ రీ డెవలప్ మెంట్, రోడ్ డెవలప్ మెంట్ అధారిటీ అధికారులతో విడివిడిగా చర్చలు
- సింగపూర్‌లో మొట్ట మొదటి భారీ చికెన్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించిన మంత్రి
- ఐకానిక్ వర్టికల్ గార్డెన్ నిర్మాణాలను పరిశీలించిన మంత్రి, సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు



**సింగపూర్ :** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సింగపూర్ పర్యటన కొనసాగుతుంది. అమరావతి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి నారాయణ అధ్యయనం చేస్తున్నారు. సింగపూర్ తరహా స్మార్ట్ సిటీగా అమరావతి నిర్మించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. ఇందుకోసం సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలను అమరావతి కోసం ఉపయోగించుకునే ఆలోచనలో ఉంది. అమరావతి నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తున్న మంత్రి నారాయణ. రాజధానిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేలా సింగపూర్ లోని బెస్ట్ ప్రాక్టీసెస్ ను అధ్యయనం చేస్తున్నారు. గురువారం సింగపూర్ లో పలు ప్రాంతాల్లో విస్తృతంగా మంత్రి నారాయణ పర్యటించారు. సీఆర్డీయే కమిషనర్ కన్నబాబుతో కలిసి పలు అంశాలపై

మిగితా 2లో

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో.. అధికారులదే కీలక పాత్ర

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



**అమరావతి :** అన్నదాత సుఖీభవ, స్వర్ణాంధ్ర %ా%4 ఫౌండేషన్ మరియు నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. బంగారు కుటుంబాలను దత్తత చేసుకునే విషయంలో ఎవరినీ వత్తిడి చేయవద్దని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే

మిగతా 2లో



2లో

## అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే
# ఉపేక్షించం

- ప్రజలకు అధికారులే జవాబుదారీ
- టిడ్ కో గృహాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించండి
- అధికారులకు రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలు



# ప్రకృతి ఒడిలో అమరావతి

- అమరావతి ఇన్ నేచర్ కాన్సెప్ట్‌తో రాజధాని నిర్మాణం
- రహదారులు, కూడళ్లు, గ్రీన్ బెల్ట్, బఫర్ జోన్లలో ఆహ్లాదకరమైన వాతావరణం
- దేశీయ వృక్ష జాతులు, ఔషధ మొక్కలకు ప్రాధాన్యంతో హరిత ప్రణాళిక
- సింగపూర్ బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో అమరావతిలో గృహనిర్మాణం
- అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి :** రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితం అవుతున్న ప్రధాన ట్రంక్ రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్ల వద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు

మిగితా 2లో

## గూగుల్‌కు అమెరికా తర్వాత విశాఖనే... !




**అమరావతి :** విశాఖలో గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టబోతోందన్న ప్రచారం చాలా రోజులుగా జరుగుతోంది. గతంలో ఎంవోయూ కూడా చేసుకున్నారు. అయితే ఏ విభాగంలో పెట్టుబడులు పెడతారన్నదానిపై ఇప్పుడిప్పుడే క్లారిటీ వస్తోంది. అమెరికా తర్వాత అతి పెద్ద డేటా సెంటర్ ను విశాఖలోనే ఏర్పాటు చేయాలని గూగుల్ నిర్ణయించుకున్నట్లుగా అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ ప్రకటించింది. గూగుల్ విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను నిర్మించడానికి 6 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని రాయిటర్స్ రిపోర్ట్ చేసింది. అంటే మన రూపాయల్లో 50 వేల కోట్లు. ఈ పెట్టుబడిలో 2 బిలియన్లు రెన్యూవబుల్

మిగితా 2లో

# సామాజిక బాధ్యత వృత్తి ధర్మానికి ప్రతీక డాక్టర్ బి, వెంకట్రాం..






**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ జులై 31:** వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యత, నిత్యం పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ఉద్యోగ ధర్మాన్ని పాటించిన మంచి మనిషికి కేర్ అఫ్ అడ్రస్ గా నిలిచారని డాక్టర్ బి.వెంకట్రామ్ ఆయన పదవీ విరమణ ఉత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రశంసించారు, డాక్టర్స్ ప్రశంసలజల్లులు కురిపించారు. జిల్లా కేంద్రంలోని డోర్నకల్ రోడ్డు డాక్టర్ రవిచంద్ర కన్వెన్షన్ హాల్ లో డాక్టర్ బి వెంకట్రామ్ ఘనంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, డాక్టర్స్ దేవిరెడ్డి అర్జున్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి డాక్టర్ చంద్రశేఖర్, బొడ్ల మధుసూధన్ రావు, డాక్టర్ చింతరమేష్ జర్నలిస్టులు వెంకట్రాంనర్సయ్య,రిటైర్డ్ ఉపాధ్యాయులు మైసా శ్రీనివాస్, బీజేపీ నాయకులు యాపసీతయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిన్నారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ... డాక్టర్ వెంకట్రామ్ సార్ నిండైన వ్యక్తిత్వము కలిగి తన ఉద్యోగ ధర్మాన్ని పాటించిన ఉత్తమ డాక్టర్ గా కొనియాడారు. మృధుస్వభావి, మిత భాషి, నిగర్వి అన్నారు. కోవిడ్ సమయం లో సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ గా జనం ప్రాణాలు కాపాడి రాష్ట్రం లోనే మానుకోట సివిల్ హాస్పిటల్ చరిత్రను నిలిపారు అన్నారు.అతని సహచరిణి కూడా ఆయన వలే సామాజిక కోణం ఉన్న మంచి విద్యుత్ అధికారిగా పేరు తెచ్చుకున్నది అన్నారు..సార్ కూతుళ్లు ఇద్దరినీ కూడా డాక్టర్స్ గా తీర్చిదిద్దడంలో ప్రత్యేకతను సంతరించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ సతీమణి శ్రీమతి సీతామాహాలక్ష్మి,మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్ సతీమణి ఉమా మురళీ నాయక్. డాక్టర్ కళావతి, డాక్టర్ రామకృష్ణ నాయక్, తొలి సమయం ఎడిటర్ వి. అయోధ్య రామయ్య, ఆంధ్రజ్యోతి స్టోఫ్ రిపోర్టర్ నవాబ్ దాదాపు 100మంది డాక్టర్స్ సార్ కొలీగ్స్ పాల్గొన్నారు

# ప్రకృతి ఒడిలో అమరావతి



దిశానిర్దేశం చేశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధ మొక్కలు నాటటంతో పాటు రాజధాని ప్రాంతం అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్ , బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్ ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

**బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధాని**

గ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఏడీసీ అధికారులకు సూచించారు. అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగుళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించి పోతున్న జాతుల మొక్కలు, వృక్షాలను కూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏపీలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగా ఉన్న యూనివర్సిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతో పాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని అన్నారు.

**సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్**

రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం చేశారు. 250 ఎకరాల ప్రాంతంలో 10 వేల మంది నివసించేలా బిడదారి ఎస్టేట్ ను నిర్మించారన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతో పాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్ప జాతుల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. శాఖమూరు రిజర్వాయర్ ను 50 ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఏడీసీ అధికారులు సీఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్ తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లను నాటాలని సీఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్న వారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్ లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండ ఉన్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడి నుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

# సింగపూర్‌లో మంత్రి నారాయణ విస్తృత పర్యటన





అధ్యయనం చేసారు. గురువారం ఉదయం సింగపూర్‌లో వేస్ట్ మేనేజ్ మెంట్ పై అధ్యయనం చేసారు. సింగపూర్ లో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అక్కడి ప్రభుత్వం తీసుకున్న చర్యలను అధికారులు మంత్రి నారాయణకు వివరించారు. చెత్త తరలింపునకు వినియోగిస్తున్న వాహనాలను మంత్రి పరిశీలించారు. ఆధునిక టెక్నాలజీతో చెత్తను సేకరించి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్న విధానాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు.

ఆ తర్వాత సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ, ప్రతినిధులతో సమావేశమైన మంత్రి నారాయణ...సింగపూర్ లో ఉపరితల రవాణా సౌకర్యాలు,మౌళిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం వంటివి ఈ అథారిటీ పర్యవేక్షణలో ఉంటాయి. ప్రజా రవాణా వ్యవస్థ, వాకింగ్ ట్రాక్ లు, సైక్లింగ్ ట్రాక్ ల నిర్మాణం కూడా ఈ అథారిటీ పరిధిలోనే ఉంటాయి. ప్రస్తుతం సింగపూర్ లో ఉన్న రవాణా వ్యవస్థ గురించి అక్కడి అధికారులు మంత్రి నారాయణకు వివరించారు. అమరావతిలో కూడా సింగపూర్ తరహాలో రోడ్ల నిర్మాణం, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్ లను ప్రభుత్వ నిర్మించనుంది. ఆయా నిర్మాణాలకు సంబంధించి పలు వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సింగపూర్ అర్బన్ రీ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు మంత్రి నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు..సింగపూర్ అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు ఈ అథారిటీ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది...సింగపూర్ లో భవన ప్రభుత్వ భవన నిర్మాణాలు డిజైన్లు రూపొందించడం,భూములపై పర్యవేక్షణ ఈ అథారిటీకి ఉంటుంది...రాబోయే 15 ఏళ్లకు సింగపూర్ అభివృద్ధికి ఈ అథారిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది..

మధ్యాహ్నం సింగపూర్ లో జేటీసీ పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్ ను మంత్రి నారాయణ సందర్శించారు...జేటీసీ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్ సింగపూర్ లోని మొట్ట మొదటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్.ఇక్కడ లైవ్ చికెన్ తో పాటు చికెన్ ప్రాసెసింగ్,ప్యాకింగ్,డెలివరీ చేస్తున్న విధానాలను మంత్రి నారాయణ అధ్యయనం చేసారు.చికెన్ వ్యర్థాలతో కూడా ఇతర ఉత్పత్తులను తయారు చేస్తున్న యూనిట్ ను మంత్రి పరిశీలించారు...రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే యూనిట్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం..

ఇక గురువారం సాయంత్రం మంత్రి నారాయణ సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను సందర్శించారు... సింగపూర్‌లో ఉన్న అతిపెద్ద వర్టికల్ గార్డెన్ ఇది.. ప్రపంచవ్యావాప్తంగా ఉన్న అనేక రకాల మొక్కలతో ఈ గార్డెన్ ఉంటుంది.క్లౌడ్ ఫారెస్ట్,ఫ్లవర్ డోమ్ లతో ఎంతో అందంగా ఆకర్షణీయంగా సింగపూర్ కే తలమానికంగా ఈ గార్డెన్స్ బై ది బే ఉంటుంది..అమరావతిలో బ్యూటిఫికేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు సీఎం చంద్రబాబు...అమరావతి బ్యూటిఫికేషన్ లో సింగపూర్ వర్టికల్ గార్డెన్ ను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి నారాయణ నిర్ణయించారు.శుక్రవారం కూడా సింగపూర్ లోనే పర్యటించనున్నారు మంత్రి... రాత్రికి సింగపూర్ నుంచి మలేషియా వెళ్లనున్నారు.

# అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం

**రామచంద్రపురం :** ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురం పట్టణంలోని ఒకటో వార్డులో ఉన్న టిడ్ కో గృహ సముదాయంలో అధికారులతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టిట్కో గృహాల్లో ఉన్న సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని అన్నారు. అంతిమంగా ప్రజలు ఇబ్బందులు పడకూడదనే నినాదంతో వివిధ శాఖల అధికారులు పని చేయాలన్నారు. ముఖ్యంగా త్రాగునీరు కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి చేసి త్వరగా మంచినీరు అందించాలన్నారు. అలాగే గృహ సముదాయాల్లో పారిశుధ్య పనులు, స్లాబ్ లీకేజీ పనులు, వాటర్ పైప్ లైన్లు తక్షణమే సరిచేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

టిడ్ కో గృహ సముదాయంలో రేషన్ షాప్ పాయింట్ ఏర్పాటు చేసి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది కొరత ఉంటే తాత్కాలిక పద్ధతిన నియమించుకునే అవకాశం చూడాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గతంలో 1088 టిడ్ కో గృహాలు నిర్మించి ఇచ్చామన్నారు. ప్రస్తుతం మూడో విడత కింద 960 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని త్వరలోనే లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రజల కోరిక మేరకు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో భోజనం పంపిణీ చేసే కాంట్రాక్టర్ను మార్చామని ఉదహరించారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక తప్పిదాలు వల్ల రాష్ట్రం అధోగతి పాలైంది అన్నారు. వైసిపి 10 లక్షల కోట్ల మేర అప్పులు పాలు చేసి, రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేశారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కమీషన్లకు కక్కుర్తి పడి పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలిపోయేలా అడ్డుకున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ ల కృషితో ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, త ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం పార్కులను ఆధునికరించి ఆహ్లాదకరమైన వాతావరణము కలిగిస్తామన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. గృహ సముదాయాల సమస్యలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణం స్పందించి అధికారులనే ప్రజల వద్దకు రప్పించి ప్రజల సమక్షంలో సమస్యల పరిష్కారానికి కృషి జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. గృహాల కోసం రుణాలు తీసుకుని ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారుల పక్షాన సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లేలా మంత్రి సుభాష్ కు ప్రజల పక్షాన విన్నవించామని త్వరలోనే సమస్యకు ఒక పరిష్కారం లభించ నుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, డి ఈ శ్రీకాంత్, టిట్కో ఎస్ ఈ శేషగిరి, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎమ్మెస్ ఓ, సి ఎల్ టి సి బిందు, రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, పట్టణ అధ్యక్షులు శివ, వార్డు కౌన్సిలర్, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ పలువురు కూటమి పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్‌కు అమెరికా తర్వాత విశాఖనే...!

ఎనర్జీ కెపాసిటీ కోసం కేటాయిస్తారు. ఇది డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ అందిస్తుంది. ఈ డేటా సెంటర్ ఆసియాలో అతిపెద్దదిగా ఉంటుందని, సింగపూర్, మలేషియా, థాయిలాండ్‌లలో గూగుల్ డేటా సెంటర్ విస్తరణలో భాగంగా ఉంటుందని రాయిటర్స్ చెబుతోంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌ను ఒక టెక్ హబ్‌గా మార్చడంలో భాగంగా, విశాఖపట్నంలో మూడు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నారా లోకేష్ ప్రకటించారు. విశాఖ అంతర్జాతీయ దిగ్గజం టెక్ కంపెనీలకు డెస్టినేషన్ గా మారుతోంది. గతంలోనే ఇలాంటి ప్రయత్నాలు చేసినప్పటికీ.. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో మొత్తం తలకిందులు అయింది.

## పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపిన లోకేష్

సమావేశంలో మంత్రి లోకేష్ చేసిన ప్రసంగం సింగపూర్ ఎన్ఆర్ఐలలో స్ఫూర్తినింపింది. ఎపి బ్రాండ్ ను ప్రమోట్ చేయడంలో ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేష్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని రగిల్చింది. 4రోజుల పర్యటనలో ఎయిర్ బస్, ఎవర్ వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రో సాఫ్ట్, మురాటా ఇంజనీరింగ్, కెరియర్, ఇన్ఫినియన్, ఐవిపి సెమి, క్యాపిటా ల్యాండ్, ఎబీమ్ కన్సల్టింగ్, డిటిడిఎస్ వంటి గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేష్ ఫలవంతమైన చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల స్థాపను నెలకొన్న అనుకూలతలు, అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆలోచింపజేశాయి. ఎపిలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను లోకేష్ ద్వారా ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఉన్నతస్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని మాట ఇచ్చారు. ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక అనుమతుల నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు ఆయా సంస్థల పూర్తి బాధ్యత తమదేనంటూ రెండోరోజు ఎపి-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి ఇచ్చిన భరోసా పరిశ్రమదారులను ఆకర్షించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమెరికా, దావోస్ పర్యటనల తర్వాత సింగపూర్ లో మంత్రి లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర విజయవంతమై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపింది.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో.. అధికారులదే కీలక పాత్ర

మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాలన్నారు. ఆగస్టు 15 కల్లా నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. ఆగస్టు 16న ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం విషయంలో పలువురు జిల్లా కలెక్టర్ల సందేహాలను నివృత్తి చేశారు. ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పీయూష్ కుమార్ వర్చువల్ గా ఈ సమావేశాలు పాల్గొని జిల్లా కలెక్టర్లు అనుసరించాల్సిన ఎస్ఓపి ని వివరించారు.

# హజ్ యాత్ర -2026కు దరఖాస్తు గడువు పెంపు

**- ఈ నెల7వ తేదీ వరకు ఆన్ లైన్ దరఖాస్తు గడువు**

**- మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి**



**అమరావతి :** హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2026 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు గడువు ను ఆగస్టు 7 వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట జులై 31వ తేదీ వరకు గడువు నిర్ణయించిందన్నారు. హజ్ కు వెళ్లాలనుకొని గడువులోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను పూరించని ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులంతా ఆగష్టు 7వ తేదీ వరకు గడువు పెంపు సౌలభ్యంతో విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా ఇప్పటికే హజ్ -2026 కు దరఖాస్తు చేసుకున్న యాత్రికులందరూ కూడా ఎంబార్కేషన్ కేంద్రాల ప్రాధాన్యతలో మార్పు చేసుకుని విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసే రూ. లక్ష ఆర్థిక సాయాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా విజయవాడ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి హజ్ యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఇకపైన గడువు పొడిగింపు ఉండదని, అందువల్ల హజ్ 2026 చేయదలచుకున్నవారు త్వరపడాలని మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు.